# 7 గంటలు

## తొలిరోజు ముగిసిన కేటీఆర్ విచారణ



- ఫార్ములా ఈ రేస్‌పై ఏసీబీ ప్రశ్నలు
- మరోమారు విచారణకు పిలిచే అవకాశం ?
- అధికారులకు పూర్తిగా సహకరించానన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్

04


అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

గురువారం 09, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :286 | పేజీలు :05




- రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి దగా..
- మాజీ వార్డు సభ్యుడి బరితెగింపు

మరిన్ని కథనాలు రేపటి సంచికలో




కలెక్షన్ సెలక్షన్

# 'ప్రావీణ్య'లు

## అవుట్ సోర్సింగ్ పద్ధతిన అసిస్టెంట్లుగానూ ఏజెంట్లు

- ఓ కీలక విభాగంలో అసిస్టెంట్ కమ్ ఏజెంటు టార్గెట్ వసూళ్లు
- ఆర్సీ కార్డుల అందజేత ద్వారా వాహనదారుల జేబులు లూటీ
- ఇక ఫైల్స్ పై సింబల్స్ వేస్తున్న మరో అసిస్టెంట్
- రవాణా శాఖ వరంగల్ జిల్లా ఆఫీస్ లో నెలకొన్న స్థితి ఇది
- ప్రై'వేటు' బాగోతంపై 'అక్షరదర్బార్' కథనం కలకలం
- ప్రభుత్వ నిఘా విభాగాల ఆరా.. వెలుగులోకి పలు అంశాలు

02

రవాణా శాఖ వరంగల్ జిల్లా కార్యాలయంలో ఏజెంట్లు సెక్యూరిటీ గార్డులుగానే గాకుండా వివిధ విభాగాల్లో అసిస్టెంట్ విధుల్లో చేరినట్లు తెలిసింది. ఈ అసిస్టెంట్లు ఆఫీసులో అసిస్టెంట్ కమ్ ఏజెంట్ గా డ్యూయల్ రోల్ పోషిస్తున్నట్లు సమాచారం. కీలకమైన ఓ సెక్షన్ లో అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న అసిస్టెంట్ కమ్ ఏజెంటు ఆర్సీ కార్డుల ద్వారా పని దినాల్లో ప్రతిరోజు వాహనదారుల నుంచి రూ.వేలు గుంజుతున్నట్లు తెలిసింది. ఇంకో ఏజెంటు అధికారుల అసిస్టెంట్ గా ఆఫీసులో ఫైళ్లపై సింబల్స్ వేస్తూ కలెక్షన్లలో అన్నీ తానై వ్యవహరిస్తున్నట్లు సమాచారం. తాజాగా ఈ ఆఫీస్ లో ప్రైవేటు వ్యక్తుల ఆరాచకాలు, అక్రమాలు, వసూళ్లు, దోపిడి దందాపై ప్రభుత్వ నిఘా విభాగాలు కూడా దృష్టి సారించినట్లు సమాచారం. రవాణా శాఖ వరంగల్ జిల్లా కార్యాలయంలో ఏజెంట్లు అవుట్ సోర్సింగ్ పై సెక్యూరిటీ గార్డులుగా నియామకం కావడం, సెక్యూరిటీ గార్డ్ కమ్ ఏజెంట్ గా డ్యూయల్ రోల్ పోషిస్తూ ఆఫీసులో వాహనదారుల నుంచి ప్రతి పనికి ఫిక్స్ డ్ ముడుపులను వసూలు చేస్తుండటం, ప్రధానంగా ఆఫీసు సమీపంలో ఏజెంట్ కార్యాలయం నిర్వహిస్తున్న ఓ సెక్యూరిటీ గార్డ్ ఫైనాన్స్ సంస్థలు బకాయిదారుల నుంచి తెచ్చే వాహనాల రిజిస్ట్రేషన్లలో పెద్ద మొత్తంలో డబ్బు తీసుకుంటుండటంపై 'అక్షరదర్బార్' పత్రికలో బుధవారం 'డ్యూయల్ రోల్' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఓ ప్రభుత్వ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తుల హవా నడుస్తుండటంపై వెలువడిన ఈ కథనం కలకలం సృష్టించింది.

–అక్షరదర్బార్, వరంగల్



# డీటీఓ లక్ష్మి సరెండర్!

జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఉత్తర్వులు

- విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫలితం
- రవాణా శాఖ జిల్లా కార్యాలయంలో కలెక్షన్లపై 'అక్షరదర్బార్' కథనం
- ప్రై'వేటు' వ్యక్తుల వసూళ్ల దందాపై జిల్లా కలెక్టర్ ఆరా

04

- డబ్బులు ఇవ్వకుండా రెండేండ్లుగా ముప్పుతిప్పలు
- ఆస్తులు అమ్మైనా కడతానంటూ పెద్దల సమక్షంలో నోట్ రాసిచ్చిన వైనం
- వాయిదాలోపే ఆస్తి కుటుంబసభ్యుల పేర మార్చి మోసం
- ఇప్పుడు ఇవ్వడానికి నా దగ్గర ఏంలేదు అంటూ బుకాయింపు
- లబోదిబోమంటున్న 62 మంది అన్నదాతలు
- కేటుగాడితో మాజీ సర్పంచ్ మిలాఖత్ ?
- కేసులు, పోలీస్‌స్టేషన్లంటూ పైకి హంగామా..
- ఆయన డైరెక్షన్‌లోనే తతంగమంతా..
- వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఓ గ్రామంలో ఘటన
- మరిన్ని వివరాలు రేపటి సంచికలో..

## రూ. 40 లక్షలు

# స్వాహా !

మాయమాటలతో మభ్యపెట్టిండు. అమాయకులైన రైతులను నిండా ముంచి రూ. 40 లక్షలకుపైగా ఎగనామం పెట్టిండు. అన్నదాతలు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని పందికొక్కులా దిగమింగి పైసలివ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్నడు. రేపు, మాపు అంటూ వాయిదాలతోనే కాలం వెళ్లదీస్తూ చివరికి చేతులెత్తేసిండు. ఆస్తులు అమ్మైనా సరే మీ డబ్బు చెల్లిస్తానంటూ నమ్మబలికి పెద్ద మనుషుల సాక్షిగా రాసిచ్చిన నోట్‌ను గాలికొదిలిండు. వాయిదా వచ్చేలోపు పథకం ప్రకారం ఆస్తులను కుటుంబ సభ్యుల పేర మార్చి మరో మారు దగాచేసిండు. ఇవ్వడానికి నా దగ్గర ఏంలేదు.. ఏం చేసుకుంటారో చేసుకోండంటూ మొండికేసిండు. లబోదిబోమంటూ బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని గత ప్రభుత్వంలోని పాలకులకు మొరపెట్టుకున్నా ఫలితంలేదు. ప్రభుత్వం మారడంతో వారిలో మళ్లీ ఆశలు చిగురించాయి. రెండేండ్లుగా నానుతున్న సమస్యకు ఇప్పటికైనా పరిష్కారం దొరుకుతుందన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఓ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఎగ్గొట్టిన మాజీ వార్డు మెంబర్, తాను బాధితుడేనంటూ పైకి మాత్రం రైతుల పక్షాన పోరాడుతున్నట్లు కటింగ్ ఇస్తూ, కేటుగాడితో మాజీ సర్పంచ్ చేసుకున్న చీకటి ఒప్పందం, సుమారు రూ.50 లక్షల వరకు నష్టపోయి గోస పడుతున్న 62మంది రైతుల ఆవేదనపై రేపటి నుంచి అక్షరదర్బార్‌లో వరుస కథనాలు..

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

- ముగ్గురు మావోయిస్టులు మృతి
- బీజాపూర్ జిల్లా సరిహద్దులో ఘటన
- ఈ ఏడాదిలో రెండో ఎన్‌కౌంటర్

03

# కక్కుర్తి హెచ్‌ఎం



- రూ. 2వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన హెడ్ మాస్టర్
- ఔట్‌సోర్సింగ్ టీచర్ జీతం విడుదల చేసేందుకు లంచం డిమాండ్
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు

03




- అవుట్ సోర్సింగ్ పద్ధతిన అసిస్టెంట్లుగానూ ఏజెంట్లు
- ఓ కీలక విభాగంలో అసిస్టెంట్ కమ్ ఏజెంటు టార్గెట్ వసూళ్లు
- ఆర్సీ కార్డుల అందజేత ద్వారా వాహనదారుల జేబులు లూటీ
- ఇక ఫైల్స్ పై సింబల్స్ వేస్తున్న మరో అసిస్టెంట్
- రవాణా శాఖ వరంగల్ జిల్లా ఆఫీస్ లో నెలకొన్న స్థితి ఇది
- ప్రై'వేటు' బాగోతంపై 'అక్షరదర్బార్' కథనం కలకలం
- ప్రభుత్వ నిఘా విభాగాల ఆరా.. వెలుగులోకి పలు అంశాలు

# 'ప్రావీణ్య'లు

## కలెక్షన్ సెలక్షన్స్

**అక్షరదర్బార్, వరంగల్ :**

రవాణా శాఖ వరంగల్ జిల్లా కార్యాలయంలో ఏజెంట్లు సెక్యూరిటీ గార్డులుగానే గాకుండా వివిధ విభాగాల్లో అసిస్టెంట్ విధుల్లో చేరినట్లు తెలిసింది. ఈ అసిస్టెంట్లు ఆఫీసులో అసిస్టెంట్ కమ్ ఏజెంట్ గా డ్యూయల్ రోల్ పోషిస్తున్నట్లు సమాచారం. కీలకమైన ఓ సెక్షన్ లో అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న అసిస్టెంట్ కమ్ ఏజెంటు ఆర్సీ కార్డుల ద్వారా పని దినాల్లో ప్రతిరోజు వాహనదారుల నుంచి రూ.వేలు గుంజుతున్నట్లు తెలిసింది. ఇంకో ఏజెంటు అధికారుల అసిస్టెంట్ గా ఆఫీసులో ఫైళ్లపై సింబల్స్ వేస్తూ కలెక్షన్లలో అన్నీ తానై వ్యవహరిస్తున్నట్లు సమాచారం. తాజాగా ఈ ఆఫీస్ లో ప్రైవేటు వ్యక్తుల అరాచకాలు, అక్రమాలు, వసూళ్లు, దోపిడి దందాపై ప్రభుత్వ నిఘా విభాగాలు కూడా దృష్టి సారించినట్లు సమాచారం. రవాణా శాఖ వరంగల్ జిల్లా కార్యాలయంలో ఏజెంట్లు అవుట్ సోర్సింగ్ పై సెక్యూరిటీ గార్డులుగా నియామకం కావడం, సెక్యూరిటీ గార్డ్ కమ్ ఏజెంట్ గా డ్యూయల్ రోల్ పోషిస్తూ ఆఫీసులో వాహనదారుల నుంచి ప్రతి పనికి ఫిక్స్ డ్ ముడుపులను వసూలు చేస్తుండటం, ప్రధానంగా ఆఫీసు సమీపంలో ఏజెంట్ కార్యాలయం నిర్వహిస్తున్న ఓ సెక్యూరిటీ గార్డ్ ఫైనాన్స్ సంస్థలు బకాయి దారుల నుంచి తెచ్చే వాహనాల రిజిస్ట్రేషన్లలో పెద్ద మొత్తంలో డబ్బు తీసుకుంటుండటంపై 'అక్షరదర్బార్' పత్రికలో బుధవారం 'డ్యూయల్ రోల్' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఓ ప్రభుత్వ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తుల హవా నడుస్తుండటంపై వెలువడిన ఈ కథనం కలకలం సృష్టించింది.

### - ఆర్సీ కార్డుల సేల్

రవాణా శాఖ కార్యాలయాల్లో ప్రైవేట్ వ్యక్తులకు ప్రవేశం లేదని శాఖ ఉన్నతాధికారులు చెబుతున్న మాటలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయనే ఆరోపణలున్నాయి. ఏజెంట్లు ఆఫీసులోకి రావటమే కాదు వివిధ మార్గాల్లో ఆఫీసు కౌంటర్ల వద్ద, సెక్షన్లలో చేరి వాహనదారుల నుంచి ముడుపులు సేకరించడమే లక్ష్యంగా నడుచుకుంటున్నారు. గతంలో ఇక్కడ ఏజెంట్ గా పని చేసిన ఓ వ్యక్తి అవుట్ సోర్సింగ్ ద్వారా ఈ ఆఫీసులో అసిస్టెంట్ గా చేరాడు. కీలకమైన ఓ సెక్షన్ లో కొన్నేళ్ల నుంచి అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్నాడు. వాహనదారులకు నేరుగా ఆర్సీ కార్డుల సేల్ ద్వారా వాహనదారుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు ఆర్జిస్తున్నాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనదారులకు పోస్టు ద్వారా ఆర్సీ కార్డులను పంపాల్సి ఉంది. అయితే పోస్టు ద్వారా కాకుండా నేరుగా ఆఫీసులోనే ఆర్సీ కార్డు పొందాలనే వాహనదారుల నుంచి ఫిక్స్ డ్ ముడుపులను చేయడంలో సదరు అసిస్టెంట్ 'ప్రావీణ్య'త కనబరుచుతున్నట్లు తెలిసింది. ఒక్కో ఆర్సీ కార్డుకు రూ.300 చొప్పున పని దినాల్లో ప్రతిరోజు సుమారు 20 నుంచి 40 ఆర్సీ కార్డులను వాహనదారులకు నేరుగా అందజేస్తూ రూ.వేలు ఆర్జిస్తున్నట్లు తెలిసింది. ఇక మరో అసిస్టెంట్ అధికారుల అసిస్టెంట్ గా కలెక్షన్లలో 'ప్రావీణ్య'త చాటుతున్నట్లు తెలిసింది. ఈయన ఫైల్స్ పై సింబల్స్ వేయటం, ఆ తర్వాతే సదరు ఫైల్స్ అధికారుల వద్దకు వెళుతుండటం, క్లియర్ అవుతుండటం జరుగుతుందని ఇక్కడ ప్రచారంలో ఉంది.

### - నిఘా విభాగాల ఆరా

ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రవాణా శాఖ వరంగల్ జిల్లా కార్యాలయంలో అక్రమాలు, వసూళ్ల వ్యవహారం, ప్రైవేటు వ్యక్తుల హవాపై తాజాగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో పలు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. కొద్ది నెలల క్రితం ఈ ఆఫీసులో సెక్యూరిటీ గార్డుగా విధుల్లో చేరి ఆఫీస్ సమీపంలోనే ఏజెంట్ కార్యాలయం నిర్వహిస్తూ డ్యూయల్ రోల్ చేస్తున్న అ... దందాలు చాలానే ఉన్నాయని నిఘా విభాగాల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. గతంలో ఏజెంట్ గా వ్యవహరించటంతో పాటు రవాణా శాఖలోని ఒక అధికారి వద్ద ఈయన అసిస్టెంట్ గానూ పనిచేసినట్లు తెలిసింది. ఆ తర్వాత ఆఫీసులోని ఓ సెక్షన్ లో ఆపరేటర్ గానూ విధులు నిర్వహించినట్లు సమాచారం. ఆఫీసులో అధికారి ఎవరైనా సెలవుపై వెళ్తే సదరు అధికారి కౌంటర్ వద్ద అన్నీ తానై వ్యవహరిస్తూ అధికారి పేరుతో వాహనదారుల నుంచి డబ్బు గుంజినట్లు కూడా తాజాగా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఇటీవల సెక్యూరిటీ గార్డు విధుల్లో చేరి సెక్యూరిటీ గార్డ్ కమ్ ఏజెంట్ గా వ్యవహరిస్తున్న అ... ఓ ప్రధాన రాజకీయ పార్టీలో చురుకైన పాత్ర వహిస్తూ వరంగల్ లోని ఓ డివిజన్ సదరు పార్టీ ముఖ్య నాయకుడిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఇలాంటి వ్యక్తికో సెక్యూరిటీ గార్డు విధుల్లో కొనసాగే అవకాశం కల్పిస్తుండటం, ఆఫీసులో ప్రాధాన్యం ఇస్తున్న అధికారుల తీరు తీవ్ర విమర్శలకు తావిస్తుంది. 'అక్షరదర్బార్' కథనంపై శాఖలోనూ చర్చ జరిగినట్లు సమాచారం. రేపటి సంచికలో మరిన్ని వివరాలు..

# రేవంత్ ది పైశాచిక ఆనందం

- భయపడేది లేదు. బాధపడేది లేదు.
- ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వెళ్తా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అక్షరదర్బార్, హైదరాబాద్: కనపు సింహాసనంపై శునకాన్ని కూర్చుండబెట్టినా దాని బుద్ధి మారదంటూ సీఎం రేవంత్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' కేసు లేదు పీసు లేదు. ఇది ఒక లొట్టపీసు కేసు మాత్రమే. ఇందులో ఇంకా ఏం లేదు. ఈడికేలి పైసా పోయింది.. అక్కడ పైస ఉన్నది. అవినీతి ఎక్కడ జరిగిందని అడిగితే నీళ్లు నములుతున్నరు. అందుకే నేను రేవంత్‌రెడ్డిని అడుగుతున్న. నీకు పైశాచిక ఆనందం ఉంది. నేను జైలుకు వెళ్లినకాబట్టి అందరినీ జైలుకు పంపాలనే నీకు ఆనందం. ఏసీబీ విచారణ ముగిసిన అనంతరం తెలంగాణ భవన్‌కు వెళ్లగా అక్కడ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

### నిన్ను ముఖ్యమంత్రి కింద చూస్తలేరు..

'ప్రపంచపటంలో హైదరాబాద్, తెలంగాణను పెట్టాలని మా నాయకుడు కేసీఆర్, మా కమిట్‌మెంట్. మేం నీలాగా రూ.50లక్షలతో దొరికిన దొంగలం కాదు. నీలా లుచ్చా పనులు చేసినోళ్లం కాదు. నీకు భయపడే వారు బీఆర్ఎస్ పార్టీలో, తెలంగాణలో ఎవరూ లేరు. ఇది నేను చెప్పడం కాదు.. మీరంతా చూస్తున్నరు. రాష్ట్రంలో ఎవరూ రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి కింద చూస్తలేడు. సంవత్సరం అయినా కూడా నిన్ను ఎవరూ దేకపోతే నేనేం చేయాలి? అందుకే పెద్దలు ఎప్పుడో చెప్పారు. కనపు సింహాసనమున శునకమును కూర్చుండబెడితే.. దానికి ఆ బుద్ధి రాదు. అందుకే భయపడేది లేదు. బాధపడేది లేదు. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వెళ్తా'నన్నారు.

## ఇది క్షమించలేని తప్పు..

- తిరుపతి తొక్కిసలాట ఘటనపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- అధికారులపై ఫైర్.. బాధితులకు పరామర్శ
- ఎస్పీ బదిలీ.. డీఎస్పీ సస్పెన్షన్

అక్షరదర్బార్, తిరుపతి: తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనంకు సంబంధించి.. తిరుపతిలో టికెట్ల పంపిణీ కేంద్రాల వద్ద నిన్న జరిగిన తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బైరాగిపట్టెడలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని అధికారులు, నేతలతో కలిసి పరిశీలించారు. తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ, తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవో గౌతమిపైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోవడం.. పదుల సంఖ్యలో గాయాల పాలు కావడం క్షమించలేని తప్పు అని పేర్కొన్నారు. పద్ధతి ప్రకారం పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. 2 వేల మంది మాత్రమే పట్టే పరిస్థితి ఉంటే 2500 మందిని ఎలా అనుమతించారని అధికారులను ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనకు బాధ్యులను చేస్తూ పలువురు అధికారులను సీఎం సస్పెండ్‌చేశారు. డీఎస్పీ రమణకుమార్, గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డి బాధ్యత లేకుండా పనిచేశారని వీరిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఘటన జరగకుండా కాపాడాల్సిన బా ధ్యత ఉన్నా, వాళ్లు పనిచేయలేదన్నారు. అలాగే ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, టీటీడీ ముఖ్య భద్రత అధి కారి శ్రీధర్‌ను వెంటనే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు వెల్లడించా రు.

### జాగ్రత్తలు తీసుకోవాలి

తొక్కిసలాట ఘటన గురించి సీఎం చంద్రబాబుకు టీటీడీ అధికారులు వివరించారు. చంద్రబాబు వెంట మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు ఉన్నారు. అధికారులను అడిగి సీఎం చంద్రబాబు వివరాలు తెలుసుకున్నారు. టీటీడీ అధికారులు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో, అధికారులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారితో పాటు కలెక్టర్, పోలీసు అధికారులపై సైతం మండిపడ్డారు. భక్తుల రద్దీ పెరుగుతుంటే టీటీడీ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అంబులెన్స్‌ల లభ్యత గురించి ఆరా తీశారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

### టీటీడీ జేఈవోపై ఆగ్రహం

ఈ క్రమంలో టీటీడీ జేఈవో గౌతమిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. జేఈవోగా మీ బాధ్యత గుర్తు లేదా అని ప్రశ్నించారు. భక్తుల రద్దీ చూసి టికెట్లు ఇవ్వాలని తెలియదా అని మండిపడ్డారు. భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాక ఏం చేశారని అలానే తొక్కిసలాట జరిగాక సహాయ చర్యలు ఎం చేపట్టారని ప్రశ్నించారు.  సిబ్బందికి ఆదేశాలు ఇవ్వలేరా అని జేఈవోను సీఎం చంద్రబాబు అడిగారు.

### పరామర్శ

తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను పరిశీలించిన అనంతరం సీఎం చంద్రబాబు స్విమ్స్ హాస్పటల్కి వెళ్లారు. తొక్కిసలాటలో గాయపడిన క్షతగాత్రులు దాదాపు 35 మంది ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ బాధితులను సీఎం పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. స్విమ్స్ వైద్యులతో మాట్లాడిన చంద్రబాబు క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. తిరుపతి తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం ప్రకటించింది.

# కక్కుర్తి హెచ్‌ఎం

- రూ. 2వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన హెడ్ మాస్టర్
- ఔట్‌సోర్సింగ్ టీచర్ జీతం విడుదల చేసేందుకు లంచం డిమాండ్
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు



లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన హెచ్‌ఎం

అక్షరదర్బార్, ఇల్లందు: పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన హెడ్‌మాస్టరే లంచావతారం ఎత్తి వృత్తికే కళంకం తెచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా రూ.2 వేలు లంచం తీసుకుంటూ హెచ్ ఎం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. పాఠశాలలో అవుట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న ఓ టీచర్ జీతం ఇచ్చేందుకు హెడ్‌మాస్టర్ భీమనపల్లి కృష్ణ రూ. 10 వేలు లంచం డిమాండ్ చేయగా, రూ. 2వేలకు ఒప్పందం కుదిరింది. దీంతో సదరు ఉపాధ్యాయురాలు ఏసీబీని ఆశ్రయించగా శుక్రవారం ఉదయం పాఠశాలలో హెచ్ ఎం కృష్ణకు రూ. 2 వేలు ఇవ్వబోగా అటెండర్‌కు ఇవ్వమని సూచించారు. దీంతో అటెండర్ రామకృష్ణకు లంచం ఇస్తుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. హెచ్ ఎంతోపాటు అటెండర్‌ను అరెస్టు చేసినట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు.

# భూభారతికి ఆమోద ముద్ర

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్
- త్వరలోనే మార్గదర్శకాలు విడుదల
- వీలైనంత త్వరగా చట్టం తెస్తాం: పొంగులేటి
- ప్రభుత్వానికి కృతజ్ఞతలు : భూమి సునీల్




అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టానికి ఆమోద ముద్ర పడింది. డిసెంబర్ 20న భూభారతి బిల్లును అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి బిల్లు చేరింది. గురువారం భూభారతి చట్టానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అందజేశారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది.

## ప్రజలకు మెరుగైన సేవలు : పొంగులేటి

ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా భూభారతి చట్టాన్ని అమలులోకి తెస్తామన్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఆర్వోఆర్ – 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కాగా... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## సమస్యలు తీరాలి : భూమి సునీల్

భూభారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదించడంపై న్యాయ నిపుణులు భూమి సునీల్ హర్షం వ్యక్తంచేశారు. భూభారతి చట్టం రూపకల్పనలో మేక సునీల్‌కుమార్ (భూమి సునీల్) కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదలచేశారు. తెలంగాణ ప్రజల భూమి హక్కుల రికార్డుల సమస్యల పరిష్కారంలో ఇదో కీలక మజిలీ అన్నారు. ఈ ప్రయాణంలో భాగస్వామ్యున్ని అయినందుకు సంతోషంగా ఉందన్నారు. అత్యంత ప్రజాస్వామ్యయుతంగా ఈ చట్టం రూపొందిందన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రజల భాగస్వామ్యంతో చట్టం అమలు జరగాలని, రైతుల భూమి సమస్యలు తీరాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి, ప్రభుత్వానికి, రెవెన్యూ శాఖ అధికారులకు సునీల్ కృతజ్ఞతలు తెలిపారు.

### మావోయిస్టులు అజ్ఞాతం వీడి

# జనజీవనంలో కలవాలి

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే
- మావోయిస్టు కుటుంబానికి నిత్యావరసర సరుకుల అందజేత



సరుకులు అందజేస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేత మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య కుటుంబాన్ని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే గురువారం సందర్శించారు. భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు మచ్చ సోమయ్య ఇంటికి వెళ్లి ఆయన భార్య సుగుణమ్మకు దుప్పట్లు, మెడికల్ కిట్, నిత్యావసర సరుకులను ఎస్పీ అందజేశారు. కుటుంబ నేపథ్యం, పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉందని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. మావోయిస్టు మచ్చ సోమయ్య జనంలోకి రావాలని పిలుపునిచ్చారు. అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, సోమయ్య ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే ఆయనపై ఉన్న రివార్డ్ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీ ఏ. సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యాశాఖ కార్యదర్శిగా

# యోగితా రాణా

- తెలంగాణలో ముగ్గురు ఐఏఎస్ ల బదిలీ
- ఉత్తర్వులు జారీచేసిన సీఎస్ శాంతికుమారి

అక్షరదర్బార్, హైదరాబాద్ : విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ యోగితా రాణా నియమితులయ్యారు. 2003 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణా.. ప్రస్తుతం సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే విద్యాశాఖ సెక్రెటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. దీంతో ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా యోగితా రాణాను సెక్రెటరీగా నియమించడంతో శ్రీధర్‌ను ఆ బాధ్యతల నుంచి విద్యాశాఖ రిలీవ్ చేసింది. కాగా, ఎన్ శ్రీధర్‌కు గనులశాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా 2006 బ్యాచ్‌కు చెందిన కే సురేంద్ర మోహన్‌ను రవాణా శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. యోగితా.. భద్రాచలం సబ్ కలెక్టర్‌గా, రంపచోడవరం ఐటీడీఏ పీవోగా పనిచేశా రు. 2017లో నిజామాబాద్ కలెక్టర్‌గా పనిచేస్తూ 'ఈ–నామ్' అమలులో జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.



### ఛత్తీస్ గఢ్ లో

# మరో ఎన్ కౌంటర్

* ముగ్గురు మావోయిస్టులు మృతి
* బీజాపూర్ జిల్లా సరిహద్దులో ఘటన
* ఈ ఏడాదిలో రెండో ఎన్ కౌంటర్



అక్షరదర్బార్, ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా సరిహద్దులో గురువారం ఉదయం భద్రతా సిబ్బందికి, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది ఉమ్మడి బృందం యాంటీ మవోయిస్టు ఆపరేషన్ నిర్వహిస్తుండగా కాల్పులు చోటుచేసుకున్నాయి. సుమారు గంటన్నరపాటు కొనసాగిన భీకర ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్), సీఆర్‌పీఎఫ్ కు చెందిన జవాన్లు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవల వరుసగా కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. ఈనెల ఐదో తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే. అలాగే ఈనెల 6వ తేదీన కుట్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేలి సమీపంలో మావోయిస్టులు మందుపాతర పేల్చి ఎనిమిది మంది జవాన్లు, డ్రైవర్ మృతి చెందిన విషయం తెలిసిందే.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# 7 గంటలు ఇన్వెస్టిగేషన్

- తొలిరోజు ముగిసిన కేటీఆర్ విచారణ
- ఫార్ములా ఈ రేస్‌పై ఏసీబీ ప్రశ్నలు
- మరోమారు విచారణకు పిలిచే అవకాశం ?
- అధికారులకు పూర్తిగా సహకరించానన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోన్న ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ 1గా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. ఈరోజు ఏసీబీ విచారణకు హాజరయ్యారు. హైకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు.. లాయర్‌తో పాటు విచారణకు హాజరైన కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు సుమారు 7 గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించారు. కాగా.. విచారణ అనంతరం ఏసీబీ కార్యాలయం నుంచి బయటకు వచ్చిన కేటీఆర్.. మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఎప్పుడు పిలిచినా వస్తా..

ఏసీబీ విచారణకు పూర్తిగా సహకరించానని కేటీఆర్ తెలిపారు. తనకు ఉన్న అవగాహన మేరకు అన్నింటికీ సమాధానం చెప్పానని తెలిపారు. ఇది ఒక అసంబద్ధమైన కేసు అని, రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని అధికారులకు తాను చెప్పినట్టు కేటీఆర్ వెల్లడించారు. మళ్లీ ఎన్నిసార్లు పిలిచినా విచారణకు హాజరవుతానన్నారు. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదని.. ఎప్పుడు పిలిచినా వస్తానని చెప్పుకొచ్చారు. పైసలు పంపించానని చెప్తున్నా.. పైసలు వాళ్లదగ్గరున్నట్టు వాళ్లు కూడా చెప్తున్నారు.. ఇంకా ఇందులో కరెప్షన్ ఎక్కడుందని కేటీఆర్ ప్రశ్నించారు. విచారణలో ఎలాంటి ప్రశ్నలు అడిగారని మీడియా ప్రతినిధులు అడగ్గా.. కేటీఆర్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. కొత్తగా ఏమీ అడగలేదని.. 4 ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి రాసిచ్చిన ప్రశ్నలనే అధికారులు తిప్పి తిప్పి అడిగినట్టు కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.



నివాళులర్పిస్తున్న ముస్లిం సంఘం నాయకులు

# ఘనంగా షేక్ ఫాతిమా జయంతి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు ముజాహిద్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి అమీన్, మండల ఉపాధ్యక్షుడు అహ్మద్ ఖాన్, తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధికార ప్రతినిధి అయుబోద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మజీద్ కమిటీ అధ్యక్షుడు గయాస్ ఖాన్, మృతు మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షరావత్, అస్మా అంజుమ్, జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, అస్రార్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కాటారం మండల అధ్యక్షుడిగా రంజిత్ కుమార్



అక్షర దర్బార్, కాటారం : బీజేపీ కాటారం మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పాగె రంజిత్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు బీజేపీ పెద్దపల్లి సంస్థగత ఎన్నికల అధికారి అయ్యన్న గారి భూమయ్య, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, ఎన్నికల అధికారి భూమయ్య, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, మండల ఎన్నికల అధికారి పిల్లల మర్రి సంపత్ తదితరులకు ధన్యవాదములు తెలిపారు.



నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

# రామ శ్రీనివాస్ కు ఘన నివాళి..

అక్షర దర్బార్, సంగెం : పద్మశాలీల ఐక్యతకు,అభ్యున్నతికి ఎనలేని సేవ చేసి, దేశ చరిత్రలోనే పద్మశాలి సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేసిన రామ శ్రీనివాసుకే దక్కుతుందని పద్మశాలి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కందగట్ల నరహరి అన్నారు. గురువారం సంగెం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో రామ శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామ శ్రీనివాస్ మోక్షారామా ఫౌండేషన్ పేరుతో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టారని,అమ్మ ఒడి పేరుతో అనాథలు,వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు.  కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొంతం వేణు, కార్యవర్గ సభ్యులు బూర ప్రకాష్, బిట్ల రామకృష్ణ,కందగట్ల సంపత్,బిట్ల తిరుపతి,కందగట్ల వెంకటేశ్వర్లు, పేరాల లక్ష్మీనర్సయ్య,బిట్ల వేణు, ఇప్పకాయల రాజనరేంద్రపులిపాటి మధు సుధాన్ ,కటకం భిక్షపతి,అందె కృష్ణ మూర్తి, బిట్ల ఉప్పలయ్య, ఇప్పకాయల లక్ష్మీనారాయణ, భిక్షపతి, బిట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డీటీఓ లక్ష్మి సరెండర్!

- కలెక్టర్ సత్య శారదా దేవి ఉత్తర్వులు
- విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫలితంగా..
- రవాణా శాఖ జిల్లా కార్యాలయంలో కలెక్షన్లపై 'అక్షరదర్బార్' కథనం
- ప్రై'వేటు' వ్యక్తుల వసూళ్ల దందాపై జిల్లా కలెక్టర్ ఆరా



అక్షరదర్బార్, వరంగల్ : రవాణా శాఖ వరంగల్ జిల్లా అధికారి (డీటీఓ) లక్ష్మీపై వేటు పడింది. జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆమెను హైదరాబాద్ లోని రవాణా శాఖ కేంద్ర కార్యాలయానికి సరెండర్ చేశారు. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు వెలువడినట్లు తెలిసింది. రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై కొద్ది రోజుల క్రితం వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి కలెక్టరేట్ లో నిర్వహించిన సమావేశంలో డీటీఓ లక్ష్మి నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వటం, సమావేశం నుంచి వెళ్లిపోవడం, ఆమెకు జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా రవాణా శాఖ వరంగల్ జిల్లా కార్యాలయంలో పర్యవేక్షణ కొరవడం వల్ల ప్రైవేట్ వ్యక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటం, పనికో రేటు నిర్ణయించి వాహనదారుల నుంచి ఓపెన్ గా ముడుపులు వసూలు చేస్తుండటం,  అడ్డూ అదుపు లేకుండా కలెక్షన్స్ సాగిస్తుండటంపై 'అక్షరదర్బార్' బుధవారం 'డ్యూయల్ రోల్' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనంపైనా జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆరా తీసినట్లు తెలిసింది. రవాణా శాఖ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై సమాచారం సేకరించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో డీటీఓ లక్ష్మిని జిల్లా కలెక్టర్ సరెండర్ చేయటం విశేషం. ఒక జిల్లా అధికారిని కలెక్టర్ సరెండర్ చేయటం హాట్ టాపిక్ గా మారింది. రోడ్డు భద్రత మాసోత్సవాలపై గురువారం జిల్లా కలెక్టర్ అధికారులతో నిర్వహించిన సమావేశానికీ డీటీఓ లక్ష్మి హాజరు కాలేదు. మోటారు వెహికల్ ఇన్ స్పెక్టర్ జయపాల్ రెడ్డి హాజరయ్యారు.

# జున్నుపాలతో లేగ దూడల్లో రోగ నిరోధక శక్తి

- దుగ్గొండి పశువైద్యాధికారి వి.సోమశేఖర్
- గుడ్డేలుగులపల్లెలో పశు వైద్య శిబిరం

అక్షర దర్బార్, దుగ్గొండి: పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని దుగ్గొండి పశువైద్యాధికారి సోమశేఖర్ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని గుడ్డె లుగులపల్లి గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స అందించారు. దుగ్గొండి తిమ్మంపేట పశువైద్యాధికారులు సోమశేఖర్, బాలాజీ హాజరై పశువులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో సూపర్వైజర్ యండి జహంగీర్,గోపాల మిత్రులు ఈ. కుమారస్వామి, బి.మధుకర్, ఎండీ.అక్బర్, సి.హెచ్.ప్రసాద్, కె.రాజ్ కుమార్, కె.శివ, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



పశువులకు మందులు అందజేస్తున్న వైద్యులు

# గోదావరి తీరంలో పారిశుధ్యం పనులు

అక్షర దర్బార్, కాటారం :మహదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం గోదావరి నదీ తీరంలో పారిశుద్ధ పనులు చేపడుతున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం కావడంతో రాష్ట్రంలోని నలుమూలల నుండీ భక్తులు వస్తుండగా గోదావరి నది ఒడ్డున చెత్త చెదారం పేరుకు పోయి దుర్వాసన వస్తుంది.ఈ క్రమంలో అప్రమత్తమైన అధికారులు గురువారం పారిశుద్ధ పనుల ప్రక్రియను చేపట్టారు. కాళేశ్వరం కార్యదర్శి సత్యనారాయణ పర్యవేక్షణ లో చెత్త చెదారం తొలగింపు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

